తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
18 అక్టోబర్ 2025
పేజీలు : 10



Follow :

మొక్కలను సంరక్షించడంలో

## విఫలం



### మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 జనంసాక్షి**
జిల్లా కేంద్రంలోని నల్లచెరువు బండ్‌పై సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సామాగ్రిని, మొక్కలను సంరక్షించడంలో విఫలమయ్యారని మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు ట్యాంకుబండుతో పాటుగా, ఇండోర్ స్టేడియంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నల్లచెరువు ట్యాంక్ బండ్‌పై సుందరీకరణ పనుల్లో భాగంగా చేయించిన ఏర్పాట్లను వస్తు సామాగ్రిని స్వయంగా పరిశీలించారు. ట్యాంక్ బండ్ పై సరైన నిర్వహణ లేక కొద్ది కాలం క్రితం నాటిన మొక్కలు కూడా ఎండిపోయి కనిపించడంతో మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన వనపర్తి లైటింగ్ బోర్డు, ఇతర వస్తువులు సైతం పగిలిపోయి కనిపించడంతో వస్తువులను ఏర్పాటు చేయడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అంటూ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వాటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని, మొక్కలను సైతం తిరిగి నాటించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని కలెక్టర్ ఆదేశించారు.దాంతోపాటుగా ట్యాంక్బండ్‌కి ఇరువైపులా ఆర్చితోపాటు గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలస్యం చేయకుండా ఈ పనులన్నీ సరితగా తిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. తిరిగి మొక్కలు నాటిన అనంతరం మొక్కలు పాడవకుండా మిగతా 2లో..



## కల్వర్టు మూసినా..

- దేవాలయం ప్రాంగణంలో నీరు నిలిచి భక్తులకు ఇబ్బంది
- నీటి లో ట్రాన్సఫార్మర్ నిత్యం రద్దీగా ఉండే రహదారి

# అధికారులకు పట్టదా..?



**రాజాపూర్,అక్టోబర్ 17(జనంసాక్షి)** :మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి 44 ముఖ్య కూడలిలో, ఖానపూర్, చాలా గిరిజన తాండాలకు వెళ్ళే దారిలో, హైవే కు ఆనుకొని ఉన్న కల్వర్ట్ మట్టితో మూసుకుని పోవడంతో, వర్షం నీరు రోడ్డు పై నిలిచిపోయింది. పక్కనే హనుమాన్ దేవాలయం ఉండటంతో నిత్యం భక్తులు వస్తుంటారు. అక్కడ విద్యుత్ సరఫరా దేవాలయం ప్రాంగణంలో లో ఉన్న ట్రాన్సఫార్మర్ నుండి జరుగుతుంది. కానీ నీరు నిలిచి ట్రాన్సఫార్మర్ దగ్గరికి ఎవరు వెళ్ళలేని పరిస్థితి, ఆన్ ఆఫ్ స్విచ్ కూడ నీటిలో ఉన్నది. నిత్యం చాలా వాహనాలు, వ్యవసాయ కూలీలు కాలి నడకన వెలుతుంటారు.విద్యుత్ ట్రాన్సఫార్మర్ నీటిలో ఉండటం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అని రంగారెడ్డిగూడ గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే నీరు తీసివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ని వివరణ అడుగగా నీరు వెళ్ళే కల్వర్ట్ శుభ్రం చేయిస్తామని తెలిపారు.

## త్వరగా గృహ ప్రవేశం చేసుకోవాలి



8లో..

## బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

- మద్దతు ప్రకటించిన అన్నీ రాజకీయ పార్టీలు




9లో..

## డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఉద్యమకారుడి నామినేషన్



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 17 :** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం చేర్యాల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ జహురుద్దీన్ శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏఐసీసీ పరిశీలికు రాలు ఎన్నికల ఇంచార్జి జ్యోతి రావుటలకి మిగతా 8లో..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తాను చాటాలని, ప్రతీ గ్రామంలోనూ విజయకేతనాన్ని ఎగురవేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకూ తాను అండగా నిలబడతానని, అలాగే పార్టీ శ్రేణులు కూడా పార్టీని విజయ పథంలో నడిపించడంలో తనకు సహకారం అందించాలని కోరారు. డీసీసీ ఎన్నికలపై అభిప్రాయాలను సేకరించడం కోసం కాంగ్రెస్ అధిష్టానం నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్చర్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అనిరుధ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త తన బలమని, కార్యకర్తలు అందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగానే భావిస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రజా ఆదరణ చూరగొని. పార్టీకి విజయాలను అందించడంలో తనకు అండగా నిలవాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నేతలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని, అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా ప్రతీ స్థానంలోనూ పార్టీ అభ్యర్థులు గెలిచేలా చూడాలన్నారు. దీని కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, గడచిన 22 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకోవడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకం అవుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జడ్చర్ల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించారు. నియోజకవర్గంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నవోదయ విద్యాలయం, త్రిపుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ లను మంజూరు చేయించానని గుర్తు చేసారు. నియోజకవర్గంలో విద్యుత్ కొరతను నివారించేందుకు ఇప్పటికే 21 సబ్ స్టేషన్లు మంజూరు చేయించాననీ ప్రస్తావించారు. ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు పూర్తి స్థాయిలో సాధించే దిశగా కృషి చేస్తున్నానని వెల్లడించారు. బాదేపల్లి పాఠశాల నూరేళ్ల పండుగ సందర్భంగా నవంబర్ 29న జడ్చర్ల కేంద్రంలో సినీ కళాకారులతో మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మ్యూజికల్ నైట్కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాననీ ఎమ్మెల్యే వెల్లడించారు.. సమావేశంలో జడ్చర్ల, మిడ్జిల్, ఉర్కొండ మండలాల నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు స్వీకరించగా, మధ్యాహ్నం మిగతా 8లో..



## మొక్కలను సంరక్షించడంలో విఫలం

ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం**

జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో కలెక్టర్ తన సొంత నిధులతో పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేయించిన వుడెన్ షటిల్ కోర్ట్, జిమ్ సెంటర్ ప్రారంభానికి సిద్ధం అయిన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిమ్ సెంటర్, వుడెన్ షటిల్ కోర్టును కలెక్టర్ పరిశీలించారు. ఆడుకోవడానికి వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అకాడమీ విద్యార్థులకు డైలీ ఒక గంట సమయం ఆడుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్రీడలతో యువతలో పట్టుదల

**- జనంపల్లి శశికళ రెడ్డి**




**రాజాపూర్, అక్టోబర్ 17(జనంసాక్షి) :** ఉమ్మడి బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల క్రికెట్ క్రీడాకారులు, రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల క్రికెట్ క్రీడాకారులు కలిసి గత 15 రోజులుగా నిర్వహించిన, క్రికెట్ టోర్నమెంట్ లో రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన సాయికుమార్ క్రికెట్ టీం మొదటి బహుమతి దక్కించుకున్న సందర్భంగా జనంపల్లి శశికళ రెడ్డి అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలో గెలువాలనే పట్టుదల జీవితంలో కూడ ఏదైనా సాధించలనే పట్టుదల ను నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, శివప్రసాద్, లక్ష్మీనారాయణ గౌడ్, యాదయ్య , పవన్, అనంతయ్య, కృష్ణయ్య, సంజీవ, నరసింహులు, లక్ష్మీనారాయణ, బాలచంద్రయ్య, నారాయణ, రాములు, కరెంటు వెంకటేష్, రాజు, వినయ్, పుట్నాల సతీష్, లక్ష్మీనారాయణ వడ్ల, దేవ్య, వినోద్, శ్రీకాంత్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన శ్రీరంగాపూర్ కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజున ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడుతూ శ్రీరంగాపురం దేవాలయాన్ని టూరిజం ద్వారా అభివృద్ధిపరిచి చెరువు కట్టపై లైటింగ్ తోపాటు , ఐమాక్స్ లైట్లు ఏర్పరచాలని. రైతుల పంటలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే కేంద్రాల గురించి పలు సమస్యల గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, పెబ్బేరు యుగంధర్ రెడ్డి,కురుమయ్య,అంజి, మహేష్, టైలర్ అంజి,కాలుముర్తి,నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# డోర్నకల్-గద్వాల కొత్త రైల్వే లైన్‌కు సర్వే పూర్తి



ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ డా. మల్లురవికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 జనంసాక్షి**

సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్ , హైదరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్ కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.దీని ద్వారా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి ధర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఈ లైను ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. డోర్నకల్ స్టేషన్ సికిం ద్రాబాద్, విజయవాడ లైన్ మద్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోనా9 సమీపంలోని శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణం పూర్తి సమయం సుమారు ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని తెలిపారు. ఈ లైన్ ప్రాంతీయ ప్రాంతాలను చేస్తూ తెలంగాణలోని నైరుతి భాగాన్ని ఈశాన్య ప్రాంతాలను అనుసం ధించడంతో తెలంగాణ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా మెరుగుపడుతుం దన్నారు. ఈ లైన్ సింగరేణి కాలరీస్ల నుండి కర్ణాటకలోని విద్యుత్ ప్లాంట్లకు, రాయచూర్ టిపిఎస్ ఎమ్మారైస్ టిపిఎస్ లకు మధ్య దూరాన్ని తగ్గిస్తుందన్నారు.వనపర్తి పట్టణ గుండా వెళ్లే ఈ రైలు మార్గం ద్వారా ఈ ప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

**ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం రూ. 80 కోట్లు మంజూరు**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 జనంసాక్షి**

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ 80 కోట్ల నిధులు మంజూరనట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. 10వేల కోట్ల రూపాయలతో 6000 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ఇందులో భాగంగా వనపర్తి నియోజ కవర్గ పరిధిలోని,వనపర్తి నుంచి గోపాల్పేట ,బుద్ధారం గండి వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.51 కోట్ల 54 లక్షల రూపాయలు మంజూర య్యాయని తెలిపారు. అదేవిధంగా వనపర్తి నుంచి ఆత్మకూరు రోడ్డు వనపర్తి టు రాజపేట వరకు రూ.12 కోట్ల 82 లక్షలు,వనపర్తి నుంచి బుద్ధారం రోడ్డు చిట్యాల మీదుగా 14 కోట్ల 68 లక్షలు నిధులు మంజూరాయని,పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారం భమవుతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**బిసిల రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వమే - ఎమ్మెల్యే మేఘారెడ్డి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని,రె ఒండు నాలుకల వైఖరి వహించే బీజేపీ నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలందరికీ దేశ ప్రజలందరికీ, తెలిసిపో యిందని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి ప్రధానమంత్రిని కలిసి లిఖిత పూర్వ కంగా విజ్ఞప్తి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరిన ఎటువంటి స్పందన లేదని తెలిపారు.ఈ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బిసి బంధు నిరసన కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని, సుప్రీంకోర్టు తీర్పు రాగానే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈ నెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.



## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేదే సైన్స్

**కృష్ణ, అక్టోబర్ 17 (జనం సాక్షి):**

సైన్స్ జాతీయ దృక్పథాన్ని పెంపొందిస్తుంది అని మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు. కృష్ణ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాలలో శుక్రవారం మండల విద్యాధికారి నిజాముద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నింగమ్మ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్,పీఆర్టియూటియస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించా రు..ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు సైన్స్ పరిష్కారం చూపుతుం దని, ఎవరూ కూడా మూఢనమ్మకాలను విశ్వసించకుండా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించు కోవాల న్నారు. అదేవిధంగా విద్యార్థులంతా సైన్స్ ల్యాబ్ ను విని యోగిం చుకుని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రంకు సంబంధిం చిన అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సైన్స్ కరదీపికలను ఆవిష్కరించి, అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుర్మన్న, శ్రీనివాస్, మాధవి,రమేష్, తిమ్మప్ప,మీనా కుమారి,గీత, వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ఈరన్న, దండు శేఖర్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర,శివరాజ్,అజయ్,సలీం గ్రామ యువకులు, వై కృష్ణయ్య,డి రాములు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు పుట్టినిల్లు వనపర్తి

**- కావ్య మాలిని లఘు చిత్ర కళాకారులకు సన్మానం**

**- సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 జనంసాక్షి**

వనపర్తి జిల్లా కవులకు కళాకారులకు పుట్టి నిల్లు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షు డు పలుస శంకర్ గౌడ్ అన్నారు.సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో వనపర్తి కళాకా రులతో ఇటీవల రూపొందించిన "కావ్య మాలిని" లఘు చిత్ర కళాకారులను ఘన ంగా సన్మానించారు . ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రతిభావంతులైన కళాకారులు ఎంతో మంది ఉన్నారని,సినిమా రంగంలో కూడా చక్కగా రాణిస్తున్నారని పేర్కొన్నారు.వివిధ సామాజిక అంశాలతో లఘు చిత్రాలను నిర్మిస్తూ సామాజిక మాధ్యమాలలో మంచి గుర్తింపును తెచ్చుకుంటున్నారని వివరించారు. ఆ నేపథ్యంతో కావ్య మాలిని లఘు చిత్రం కూడా ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నదని తెలిపారు. ప్రభుత్వ పరంగా ఇలాంటి వారికి అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే చక్కటి స్థాయికి ఎదుగుతారని చెప్పారు.లఘు చిత్ర నటీ నటులు చెన్నపద్మ శంకరయ్య కళ్యాణి విజయ్ డైరెక్టర్ శ్రీమద్ బాలు నిర్మాత లక్ష్మణ్ నాయుడు, సంజు మున్నగు వారిని కళావేదిక పక్షాన శాలువ,జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కందూరు నారాయణ రెడ్డి బైరోజు చంద్ర శేఖర్ చెన్న సత్యనారాయణ, ఎం ఎ సత్తార్, దేశి రాములు యాదవ్,డా.కంటే నిరంజనయ్య బండారు శ్రీనివాస్ ,ఉప్పరితిరుమలేష్, రామకృష్ణారెడ్డి,రుకునందం అనంతప్ప, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామం చేయాలి

ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. వెంకట దాస్





**నాగర్ కర్నూల్, అక్టోబర్ 17(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని నాగర్ కర్నూల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాస్ తెలిపారు. శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ఈ సంవత్సరము ఎన్.సి.సి. చేరిన విద్యార్థులకు పెద్ద ముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, బ్లడ్ గ్రూప్ కొరకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏం. వెంకట్ దాస్ మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులు ఒక గంట సేపు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, దీనివలన మంచి శారీరక సామర్థ్యాన్ని సాధించు కోగలుగుతారు. ప్రతిరోజు ఆహారంలో గుడ్డును ఒక భాగంగా చేసుకోవాలని, ఆకుకూరలు, కాయగూరలు కాలానుగుణంగా దొరికే పండ్లు తప్పనిసరిగాతీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ముఖ్యంగా చేతులను సబ్బుతో తప్పనిసరిగాశు భ్రపరుచుకోవాలి. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత, ఎంఎల్ హెచ్పి సాయి శ్రీ, ల్యాబ్టెక్నీషియన్ కళ్యాణ్, కృష్ణారావు, ఆంజనేయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ ఫ్రంట్, పేట జిల్లా అధ్యక్షులుగా గుడేబల్లూర్ ఈడిగి విజయ్ కుమార్ గౌడ్



**కృష్ణ, అక్టోబర్ 17 (జనం సాక్షి):** బీసీ పొలిటికల్ ఫ్రంట్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడుగా గుడేబల్లూర్ ఈడిగి విజయ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నియమించినందుకు బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మెన్ బాలగొని బాలరాజు గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు ఆయిలీ వెంకన్న గౌడ్, కోర్ కమిటీ సభ్యుడు బైరూ శేఖర్ ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం, బీసీ ల రాజకీయ,ఆర్థిక, సామాజిక, విద్యా ఉద్యోగ, అవకాశాల కోసం, బీసీ ల ను చైతన్యం చేయడంలో బీసీ భావజాల వ్యాప్తి జిల్లా మండల గ్రామ స్థాయి వరకు, తీసుక వెళ్లడం లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. బీసీ ల,రాజకీయ విద్యా ఉద్యోగా లలో 42 శాతం రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాటం చేస్తానని నా మీద నమ్మకంతో పెట్టిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహస్థానని అన్నారు.

## రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు : బిజెపి

**రేవల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి)**

నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు గోపాల్ పేట ఉమ్మడి మండల భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీలకు 42% రిజర్వేషన్ సాధనకై మద్దతుగా భారతీయ జనతా పార్టీ గోపాల్ పేట్ మండల పార్టీ సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తుందని మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. ఈ బందుకు ఉమ్మడి గోపాల్ పేట్ మండల ప్రజలు సహకరించి, సంపూర్ణ మద్దతు ప్రకటించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గోపాల్ పేట్ మండల పార్టీ ఇన్చార్జి కదిరే మధు యాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రేవల్లి మండల పార్టీ ఇంచార్జ గంధం ప్రవీణ్ కుమార్, మండల కోశాధికారి అనురాగ్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాల్ దాస్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా



**కృష్ణ, అక్టోబర్ 17 (జనం సాక్షి):** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కృష్ణ మండల తహాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సుప్రీంకోర్టు జడ్జి భూషణ్ రామ కృష్ణ గవాయి పై జరిగిన దాడికి నిరసన తెలుపుతూ దాడిచేసినటువంటి దుండగులను అరెస్ట్ చేయాలని వినతి పత్రం సమర్పించారు.మండల ఇంచార్జి బోడి తేజ మాదిగ మాట్లాడుతూ ఒక రాజ్యంగా బద్ధమైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి పై దాడి జరిగింది అంటే ఇది ఒక కులవివక్షకు దారి తీస్తుందన్నారు. ఒక దళిత సుప్రీంకోర్టు న్యాయవాది దాడి చేయడం అంటే మనువాదులు రాజ్యాంగం మీద దాడి చేస్తున్నారనిపిస్తుందన్నారు. ఈ దాడి చేసిన రాకేష్ కిషోర్ పై అలాగే ఈ దాడివెనక ఉన్న శక్తులను గుర్తించి వారిపై తగుచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నాయకులు కర్కు బస్వరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయవాది పై దాడిని ఖండిస్తూ ఒక రాజ్యంగా బద్ధమైన న్యాయవాది పై దాడి జరిగింది అంటే ఈరోజు మారుమూల ప్రాంతంలో దళితులపై ఎంత వివక్షత ఉందో తెలుసుకోవాలన్నారు ఇలాంటి దుండగులను అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిచ్ పై ఎస్ జిల్లా ఇంచార్జి కర్రెప్ప,హనుమంతు, సంతోష్, రాచప్ప, ఓబులేష్,హనుమంతు,ఎ తిమ్మప్ప, బాలప్ప,రాము పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 17(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 'శాంతి నగర్ కాలని సి.హెచ్.బి.ఎస్ సంఘం రద్దుకు అభ్యంతరాలు తెలుపండి'

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 జనంసాక్షి**

వనపర్తి జిల్లా నందు ఉన్న శాంతినగర్ కాలని సి.హెచ్.బి.ఎస్. వనపర్తి సంఘం, దీర్ఘకాలికంగా ఎటువంటి కార్యకలాపాలను నిర్వహించట్లేదు, సుప్త చేతనావస్థలో ఉన్నది. తెలంగాణ రాష్ట్ర సహకార సంఘముల చట్టం 1964, సహకార సంఘాల కమిషనర్, రిజిస్ట్రార్ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారము జిల్లా సహకార అధికారి కార్యాలయం వనపర్తి వారు శాంతినగర్ కాలని సి.హెచ్.బి.ఎస్. వనపర్తి సంఘమును పరిసమాప్తము చేయటకు, మహబూబ్ అలి, సీనియర్ ఇన్స్పెక్టర్, శాంతినగర్ కాలని సి.హెచ్.బి.ఎస్. వనపర్తి సంఘానికి లిక్విడేటర్ గా నియమించడం జరిగినది. కావున శాంతినగర్ కాలని సి.హెచ్.బి.ఎస్. వనపర్తి సంఘ సభ్యులకు తెలియజేయునది ఏమనగా సంఘము పరిసమాప్తము చేయుటపై ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా పత్రికా ప్రకటన వెలుబడిన తేది నుండి 15 రోజుల లోపు జిల్లా సహకార అధికారి వనపర్తి కార్యాలయం నందు ప్రభుత్వ కార్యాలయ పని వేళల్లో అనగా ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రము 5.00 గంటల లోపు తమ అభ్యంతరాలు సమర్పించగలరని ప్రకటనలో కోరారు.

## ఉత్తమ కరెస్పాండెంట్ అవార్డు అందుకున్న వీర గోవర్ధన్ రెడ్డి




**మానవపాడు, అక్టోబర్ 17 (జనం సాక్షి)**

ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్న శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ వీర గోవర్ధన్ రెడ్డి.. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగినటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా లీడ్ ఇండియా, తెలంగాణ ప్రైవేట్ మేనేజ్మెంట్ స్కూల్ అసోసియేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డును అందుకున్న ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ కరస్పాండెంట్ వీర గోవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## పేట రైతులకు అందుబాటులో ప్యాడీ డ్రైయ్యర్

**- మార్కెట్ కమిటీ చైర్మెన్ శివారెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(జనం సాక్షి):** నారాయణపేట మార్కెట్ యార్డులో రైతులకు వరి డ్రైయార్ యంత్రాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంభించారు.చిట్టెం పర్ణిక రెడ్డి సహకారంతో నేడు నారాయణపేట వ్యవసాయ మార్కెట్‌లో ఛైర్మన్ రాంపురం శివారెడ్డి రైతులకు మరో అధునాతన యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ప్యాడీ డ్రైయ్యర్ ను ప్రభుత్వం సమకూర్చి, ట్రయల్ రన్ చేశారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రైతులకు జరిగే అనవసర వ్యయం తగ్గిపోతుందాని హర్షం వ్యక్తం చేశారు.ప్యాడీ డ్రైయ్యర్ రైతుల ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడనుందనీ ధాన్యాన్ని ఆరబెట్టడం, రాశులు చేయడం వంటి బాధలు ఇక నుంచి రైతులకు తప్పనున్నాయనీ తెలిపారు. వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు లేని ప్రస్తుత పరిస్థి తుల్లో ఈ ప్యాడీ డ్రైయ్యర్ ప్రాముఖ్యతను సంతరిం చుకుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టి రాశులు పోసుకునేందుకు గాను రైతులకు అధిక వ్యయం అవుతోందని ఇక నుంచి ఇలాంటి ఖర్చులు, రైతుల శ్రమ తొలగిపోనున్నాయనీ తెలిపారు. వానా కాలం సీజన్‌లో ఈ యంత్రం 24 గంటలు పనీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, సూపర్ వైజర్ లక్ష్మణ్, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన ఏబీవీపీ స్కాలర్‌ను అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**వనపర్తి బ్యూరో అక్టోబర్17 జనంసాక్షి :** వనపర్తి జిల్లా పానగల్ మండలం దావూద్ ఖాన్ పల్లి కి చెందిన కొంకల గట్టయ్య నాయుడు,కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ పొందిన సందర్భంగా వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ డా. కొంకల గట్టయ్య నాయుడు బాల్యం నుంచి స్వయంసేవక్ గా ఉంటూ విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి పట్టణ అధ్యక్షునిగా, వనపర్తి బడ్డన బాగ్ ప్రముఖ్ గా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసి తదానంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పొందడంతో వివిధ క్షేత్రాల బాధ్యులు అభినందించడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పెద్దమందడి మండల అధ్యక్షులు ముప్పూరు చెన్నయ్య, వనపర్తి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపొగ్ చాణక్య ,తదితరులు పాల్గొన్నారు.

## పోయిన మొబైల్‌ను సిఈఐఆర్ ద్వారా రికవరీ



**శ్రీరంగాపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ వారి మొబైల్ 24 సెప్టెంబర్ 2025 రోజున పోగొట్టుకోవడం జరిగినది. ఇట్టి ఫోను సిఈ ఐఆర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసి ఫోన్ రికవరీ చేసినట్లు కానిస్టేబుల్ వాసు తెలిపారు. రికవరీ చేసిన ఫోను ఎస్ఐ హిమ బిందు రామకృష్ణ వారి ఇంటి దగ్గరికి పోయి ఫోన్ వారికి అందించారు. సకాలంలో స్పందించి ఫోను రికవరీ చేసినందుకు ఎస్ఐ హిమబిందుకు ఏఎస్ఐ వాసు కానిస్టేబుల్ రామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

## సిపిఆర్ చేసి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చు

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**



ఈ మధ్యకాలంలో చాలా మంది కార్డియా అరెస్టుకు గురై ప్రాణాలను కోల్పోతున్నారని కార్డియా అరెస్టుకు గురైన వ్యక్తిని సిపిఆర్ చేసి ప్రాణాపయ స్థితి నుండి కాపాడవచ్చు అని ఉమ్మడి మెదక్ జిల్లా 108 మేనేజర్ షేక్ జాన్ షాహిద్ అన్నారు. 108 గ్రీన్ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రి మాత శిశు ప్రాంగణంలో కార్డియా అరెస్టుకు గురైన వ్యక్తిని ఎలా కాపాడాలని సిపిఆర్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ఎవరైనా కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సిపిఆర్ చేసి వ్యక్తిని ప్రాణాపాయం నుండి ఏ విధంగా తప్పించవచ్చో అవగాహన కల్పిం చామని అన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మేనేజర్ షేక్ శాలి హుస్సేన్ , ఇఎంటి చిరంజీవి, శంకర్ పైలట్, దయానంద్, జగదీష్ పైలెట్, అనిల్ నర్సింగ్, విద్యార్థులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌గా ఎం.ఉమా బాధ్యతలు




**చారకొండ, అక్టోబర్ 17 (జనంసాక్షి)** చారకొండ మండల నూతన తాసిల్దారుగా ఎం ఉమా శుక్రవారం నాడు బాధ్యతలను స్వీకరించారు. ఆమె నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహించి బదిలీపై చారకొండకు వచ్చారు. ఇంతకుముందు తాసిల్దారుగా విధులు నిర్వహించిన సునీత ఉప్పునుంతల మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని ఆమె అన్నారు. మండలంలోని గ్రామ ప్రజలు నాయకులు సహకరించాలని ఆమె కోరారు.

# రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే





**మానవపాడు, అక్టోబర్ 17 (జనం సాక్షి)** అలంపూర్ నియోజకవర్గం పరిధిలో, ఎర్రవల్లి చౌరస్తాలోని.. మధుఆహ్వానం మేరకు,మధు రెస్టారెంట్ మరియు హెూటల్ ప్రారంభోత్సవంలో శుక్రవారం ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆటో మొబైల్స్ ప్రారంభోత్సవంలో..**

**మానవపాడు, అక్టోబర్ 17 (జనం సాక్షి)** అలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలోని.. వీరా రెడ్డి ఆహ్వానం మేరకు, శుక్రవారం లక్ష్మీనరసింహ ఆటో మొబైల్స్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులు గా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భర్త శ్రీధర్ రెడ్డి, యువజన నాయకులు ఆర్ కిషోర్, వీరబాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతమవ్వాలి



**శ్రీరంగాపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి)** మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతమవ్వాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం నాడు మహిళ శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వనపర్తి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ. జె. మోజెస్ గారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు మరియు బలోపేత సమావేశం నిర్వహించడం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ గురించి అలాగే విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి మండల స్పెషల్ ఆఫీసర్ సుధారాణి బాల్యవివాహల నిషేధ చట్టం-2006 గురించి మాట్లాడుతూ బాల్యవివహలు నిర్మూలించాలంటే మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు చాలా కీలకం అని అన్నారు. ఎంపీడీవో రవి నారాయణ, మాట్లాడుతూ గ్రామంలో ఉన్న బాల బాలికలను వయస్సు వారిగా జాబితా తయారు చేసుకుని 15 నుండి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న బాలికల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించడము జరిగింది. ఎస్సై హిమబిందు మాట్లాడుతూ చదువు ఆపకుండాగా చదువుకునేల చెయ్యడం వలన బాల్యవివాహాలు అరికట్టవచ్చును అని అన్నారు. ఎమ్మార్వోరాజు మాట్లాడుతూ బాలకార్మికులు,స్కూల్ డ్రాపౌట్,ఉచిత నిర్బంధా విద్యాహక్కు చట్టం గురించి వివరించారు. పీహెచ్సీ డాక్టర్ రాములు మాట్లాడుతూ చైల్డ్ కు పీర్ ఎడ్యుకేటెడ్ పిల్లల గురించి అలాగే హాస్పటల్‌కు డెలివరీ కోసం వచ్చినటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే తప్పకుండా 1098 కి సమాచారం ఇస్తామని చెప్పడం జరిగింది, చట్టం-2009,తల్లిదండ్రులు కోల్పోయిన బాల బాలికలకు స్పాన్సర్షిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న విధానం అలాగే అత్యవసర సమయంలో బాలలకు ఎలాంటి సమస్య ఉన్న సంప్రదించాల్సిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,112,100 కాల్ చేసి తెలుపగలరని వివరించడం జరిగింది.అనంతరం బాలికల చట్టాల, రక్షణ గురించి సంభందించిన పోస్టర్స్ విడుదల చెయ్యడం జరిగింది. శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఇ. జె. మోజెస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి వినోద, గ్రామపంచాయితీ కార్యదర్శి శ్రీ సహదేవుడు, ఆర్డీఎస్ మోబిన్, కళాశాల లెక్చరర్స్, జై కురుమూర్తి, వెంకటకృష్ణ మండల మహిళా సమైక్య ఏపఏం ఏ. చంద్రకళ, అంగన్వాడి టీచర్లు,,గ్రామ పెద్దలు.కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులపై చర్యలు తీసుకోవాలి : బిజెపి



**మక్తల్, అక్టోబర్ 17 (జనంసాక్షి)** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు సుందరీకరణ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు స్థానిక పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మని ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గవినోళ్ల బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని మక్తల్ పెద్ద చెరువు దగ్గర ఏర్పాటు చేసే పబ్లిక్ పార్క్ ను స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ అక్కడ నిర్మించే లాడ్జింగ్, వాణిజ్య సముదా యము, సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటును భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందని అన్నారు. గతంలో ఇక్కడ పార్కు ఏర్పాటు చేయాలని మక్తల్ పుర పాలక సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. రాష్ట్రంలో ఎక్కడైనా పార్కు ప్రదేశంలో లాడ్జింగ్, వాణిజ్య సముదాయం, సులబ్ కాంప్లెక్స్ ఉంటుందా అని ప్రశ్నించారు. ఇవన్నీ ఏర్పాటు చేస్తే ప్రజలు కుటుంబాలతో పార్కుకు ఎలా వస్తారని ప్రశ్నించారు. పెద్ద చెరువు లోపల శాశ్వత నిర్మాణాలు చేయడానికి ఇరిగే షన్ అధికారులు ఎన్ ఓ సీ విధంగా ఇచ్చారని అన్నారు. అదేవిధంగా ఎన్ హెచ్ ఏఐ అధికారు లు ఎన్ వో సీ ఏ విధంగా ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నల్లే నరసప్ప, చంద్రశేఖర్ గౌడ్ జిల్లా నాయకులు కనకరాజు, వాకిటి మల్లేష్, సత్యనారాయణ, రాజశేఖర్, నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, తిమ్మప్ప, సురేష్ లింగం తదితరులు పాల్గొన్నారు.

**బిసి బంద్‌కు సంపూర్ణ మద్దతు**

రేపు జరగబోయే బీసీ జేఏసీ బందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో భారతీయ జనతా పార్టీ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు.



# వనపర్తిలో అస్తవ్యస్తమైన పనులు

మర్రికుంట కల్వర్టు ఎవరికోసం

కాంటాక్ట్ పనుల కోసం పార్టీలు ఫిరాయింపు

కాంట్రాక్టర్ల కోసమే కల్వర్టు, డ్రైనేజీల నిర్మాణం

అవసరం లేని చోట పనులు అవసరమున్న చోట శూన్యం

రోడ్లపై వేలాడుతున్న విద్యుత్ స్తంభాలు వైర్లు

పొంచి ఉన్న ప్రమాదంతో ప్రజలు ఆందోళన

వనపర్తి మున్సిపాలిటీ అవినీతిపై న్యాయస్థానం ఆశ్రయిస్తాం

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ వెల్లడి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 జనంసాక్షి**

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో కండువా కప్పుకోవడం నీతి మాటలు చెప్పడం కాంటాక్ట్ పనులు కోసం నీతిమాలిన రాజకీయాలు వనపర్తిలో అంతులేకుండా కొనసాగుతున్నాయని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయ వాది మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశా రు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో అనేక చోట్ల ఇప్పటివరకు జరిగిన సిసి రోడ్లు ,డ్రైనేజీలు, కల్వర్టులు ఇతర నిర్మాణాలు కేవలం కాంట్రాక్టర్ల జోకులు నింపటానికి మాత్రమే చేస్తున్నారని ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అవసరం ఉన్నచోట పనులు చేయకుండా అవసరం లేని చోట పనులు చేసి కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నాయకులు ఇతర పార్టీలో నుంచి వచ్చి ప్రజాధనానికి దుర్విని యోగం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమ ర్శించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు మర్రికుంట దగ్గర నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం పనుల వల్ల దాదాపు 12 కుటుం బాలు వీధిన పడుతున్నాయని. మున్సిపాలిటీలో అన్ని అనుమతులు కలిగిన ఇండ్లు, ప్లాట్లు, మరికుంట చెరువు నీటి ప్రవాహానికి కల్వర్టు నిర్మాణంతో తమ సొంత స్థిరాస్తులు కోల్పోతున్నారని ఆయన ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు చేసి అనేకమంది ఇండ్లు షాపులు ధ్వంసం చేసి నష్టం చేసిన సంగతి గుర్తు చేశారు. ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా గత ప్రభుత్వం రోడ్డు వెడల్పు పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్కచోట ఒక విధంగా రోడ్డు వెడల్పు పనులు చేశారని ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ మాదిరిగానే ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ వనపర్తి మర్రికుంట చెరువు అలుగు నీళ్ల దారి మళ్లిస్తూ ఇండ్ల మధ్య ప్రజల ఆస్తులను కోల్పోయే విధంగా డ్రైనేజీ నిర్మిస్తున్నారని అది కూడా ఒకచోట ఒక విధంగా మరొక చోట మరో విధంగా డ్రైనేజీని నిర్మిస్తున్నా రని ఆయన అన్నారు. తప్పుడు అంచనాలతో ఎస్టిమేంట్ వేసి రోడ్డు డ్యామ్ దగ్గర



కట్టవలసిన కల్వర్టు ను మరొకచోట నిర్మించి ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తున్నారని నివసించకుండా ఇండ్లు వదిలి ప్లాట్లు వదిలి పోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన తీవ్రంగా ఆవేదన చేశారు. ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా దర్జాగా దౌర్జన్యంగా ఒక ప్రజా ప్రతినిధిగా ఒక పెద్ద మనిషిగా 10 మందికి చెప్పవలసిన నాయకుడు పార్టీలు మారుతూ కాంటాక్ట్ పనులు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వర్టును 33 ఫీట్ల వెడల్పు నిర్మిస్తున్నట్లు చెప్పి మూడు నాలుగు ఫీట్ల అడుగుల లోతు గల కాలువలో కలుపుతున్నారని అన్నారు. ఈ నిర్మాణం పై ఆ ప్రాంతంలో నష్టపోతున్న కాలనీ ప్రజల పక్షాన న్యాయస్థానంలో పోరాటం చేస్తామని ఆయన వెల్లడించారు. అలుగు నీరును దారి మళ్లిస్తూ ఒక చోటికి పోవాల్సిన నీరును మరొకచోటికి మళ్ళిస్తూ ఈ అన్యాయం చేస్తున్నారని అన్నారు. మరి కుంట సమీపంలో నిర్మిస్తున్న ఈ కల్వర్టు వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ పని కేవలం కాంట్రాక్టు కొరకే చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మర్రికుంట చెరువు నుంచి గతంలో రెండు తూములు వ్యవసాయ పొలాలకు మీరు అందించిన సందర్భాలు ఉన్నాయని రాను రాను అట్టి తుమ్ములు మూసివేయడం వ్యవసాయ పొలాలు లేకపోవడం నివాస ప్రాంతాలుగా ఏర్పడ్డ ఈ ప్రాంతంలో మర్రికుంట చెరువు అలుగు నీళ్లను ఇష్ట రాజ్యాంగ అడ్డదిడ్డిగా అడ్డగోలుగా మలుపుతున్నారని అన్నారు. అక్కడ నిర్మించిన బ్రిడ్జి కూడా అధ్వానంగా ఉందని బ్రిడ్జి కింద నీళు పోవడానికి చిన్నపాటి పైపులు వేశారని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న ఆ ప్రాంతంలో చేపట్టిన బ్రిడ్జి కింద పెద్ద పైపులు వేయకపోవడంలో అనుమానం వ్యక్తం చేశారు. వీటితోపాటు వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీలో వివిధ కాలనీలలో చేపట్టిన అనేక పనులు సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారుల కను సైగల్లో నడుస్తున్నాయని బాధ్యతగల అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యతలేని పనులు చేపడుతూ అవసరం లేని చోట కాలువలు, డ్రైనేజీలు, రోడ్లు నిర్మిస్తూ పట్టణాభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారని ఆయన అన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో పాలనపరమైన వ్యవస్థ కొరవడిదని కొంతమంది రాజకీయ నాయకులు ఇష్టారాజ్యంగా చలామణి అవుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటు మున్సిపాలిటీలో నడి రోడ్డుకు అడ్డంగా కొత్త బస్టాండ్ ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల నుంచి రామాలయం వరకు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మున్సిపాలిటీ అధికారుల అసమర్థత వల్ల విద్యుత్ స్తంభాలు విద్యుత్ వైర్లు నడిరోడ్లపై వేలాడుతూ దర్శనమిస్తున్నాయని అయినా కూడా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే వనపర్తి కొత్త బస్టాండ్ ఆర్టీసీ బస్సు డిపో వెనుక పొట్టి శ్రీరాములు చౌరస్తా ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు విద్యుత్ వైర్లు కేబుల్ వైర్లు అడ్డగోలుగా ప్రమాద భరితంగా కనిపిస్తున్నాయని ఈ విషయం ఎన్నిసార్లు చెప్పినా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ విషయంపై కూడా న్యాయస్థానంలో తేల్చుకుంటామని హెచ్చరించారు. వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన ఇప్పటివరకు అనేక పనులపై న్యాయ విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులతో అన్ని పనులపై సమగ్రమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పనుల లో కూడా అస్తవ్యస్తంగా చేస్తున్నారని ఇప్పటివరకు నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లిం చలేదని అన్నారు. అన్ని విషయాలపైన సమగ్ర మైన వివరాలతో తెలంగాణ హైకోర్టులో తేల్చుకుంటామని మున్నూరు రవీందర్ ఈ సందర్భంగా అన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదామైనది

**డిఈఓ విజయలక్ష్మి**

**మల్దకల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధమైనదని డిఈఓ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారంకె ఏ జ్యోతి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పాల్గొనగాఈ సందర్భంగా ఆమె కే ఏ జ్యోతి ఉద్దేశించి మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా



విద్యార్థులకు సేవను అందించడం గొప్ప అదృష్టం అని తెలిపారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఈ వృత్తిలో సుదీర్ఘకాలంగా పనిచేసినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి సేవలను కొనియాడుతూ భావి జీవితాన్ని ఆరోగ్యంగా,అష్టైశ్వర్యాలతో కొనసాగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యా యులు సురేష్ ,సెక్టోరల్ అధికారి అంపయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు స్వామి, జిహెచ్ఎంలు బేబీకళ,వకుళ మాళిక,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,శుభ,భాస్కర్,బలరామ్, సుహాసిని,జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సెల్‌ఫోన్‌లు అందజేత

**- ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ**

**ఉర్కొండ అక్టోబర్ 17, (జనం సాక్షి)**

మండలంలో పోగొట్టుకున్న మూడు సెల్ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. మాదారం గ్రామానికి చెందిన నేరేడు చెన్నయ్య, ఉరుకొండ మండల కేంద్రానికి చెందిన సందీప్ కుమార్, అన్వర్ పాషలకు సెల్ ఫోన్ లను అందజేశారు. పోగొట్టుకున్న పోగొట్టుకున్న తమ సెల్ ఫోన్ లను అప్పగించడంతో బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గాయపడ్డ వ్యక్తికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆర్థికసాయం

**వెల్దండ అక్టోబర్ 17 (జనంసాక్షి) :**



వెల్దండ మండలం లోని గాన్గట్టు తాండకి చెందిన మాజీ సర్పంచ్ పత్య నాయక్,చేర్కూర్ గ్రామానికి చెందిన శ్రీను గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి క్రింద పడ్డారు.మండల పరిధిలోని యేన్నం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ కు విచ్చేసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్యులకు మెరుగైన వైద్యం అందిచాలని సూచించారు. తదనంతరం వారి కుటుంబాలకు ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,మాజీ ఎంపీటీసీ నిరంజన్,బచ్చలకూర శ్రీను,మైసయ్య, సత్యం,గొడుగు యాదయ్య,కొండల్ యాదవ్, వెంకటయ్య,ఆలీ,ఆనంద్,గాండ్ల జంగయ్య,చర్కా కొండల్,రామచంద్రయ్య, బర్కం గణేష్,తదితరులు. పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

**మల్దకల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**

మండలంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం శుక్రవారంమల్దకల్ పరిధిలోని పాల్వాయి, కుర్తిరావులచెర్వు,పెద్దొడ్డి గ్రామాలలో ఉచిత గాలికుంటువ్యాధినివారణ టీకాల కార్యక్రమం జరిగింది. మల్దకల్ మండల పశువైద్యధికారులు డాపి. వినయ్ కుమార్,డాఉష మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని రైతులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 286 తెల్లపశువులు,222 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం,రాజేంద్ర,యుగేందర్ రెడ్డి,అర్జున్ సింగ్, రామాంజనేయులు, మందరాముడు, రమేశ్వరయ్య,మధు తదితరులు పాల్గొన్నారు.



# కూచారం హైస్కూల్ విద్యార్థులకు బూట్ల పంపిణీ



**తూప్రాన్ అక్టోబర్ 17(జనం సాక్షి):** కుచారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు అందరికీ బూట్లు సాక్సులను కూచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు, మిత్ర సేవా సంస్థల సహకారంతో హెచ్‌సిజీ ఫౌండర్ రవీందర్, అశుతోష్, మృదుల, ప్రభాకర్ పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు సవితలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు ఫౌండర్ రవీందర మాట్లాడుతూ విద్యార్థులకు బూట్లు కావాలనే అవసరాన్ని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ ప్రధానోపాధ్యాయురాలు సవిత ద్వారా మా దృష్టికి తీసుకురాగానే హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు సభ్యులతో కలిసి కేవలం వారం రోజుల్లోనే ఈ బూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కూచారం గ్రామ యువ నాయకుడు, అసోసియేట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ కూచారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. విద్యార్థులకు పాఠశాల బూట్లను అందజేయడానికి సహకరించిన హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు ఫౌండర్ రవీందర్,అశుతోష్, మృదుల ప్రభాకర్, అడగగానే వెంటనే స్పందించి విద్యార్థులు అందరికీ బూట్లను సమకూర్చిన కూచారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ గార్లకు ప్రధానోపాధ్యాయు రాలు సవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి నరేష్ ముదిరాజ్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు యావపురం కృష్ణ, నేచర్ ఐకాన్ యూత్ ప్రెసిడెంట్ నాయిని నందు గౌడ్, నాయకులు అర్కల రమేష్ ముదిరాజ్, చింపుల మురళి, వడ్డే సత్యనారాయణ, ఇమ్మాన్యుయేల్,నారం రాజు,కర్రె కృష్ణ, దప్పు ఎల్లం, బంటు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాల్ కల్ మండల ఇన్చార్జి ఎంపీడీఓగా సౌజన్య

**న్యాల్ కల్, అక్టోబర్ 17, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా సౌజన్య శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న సౌజన్యను జిల్లా ఉన్నతాధికారులు ఇన్చార్జి ఎంపీడీఓ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు మండల ఎంపీడీఓగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ మొగుడంపల్లి మండల పరిషత్ పర్యవేక్షకులుగా బదిలీ అయ్యారు. శుక్రవారం ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారుల బృందంతో సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథకాలు అమలుపై సమీక్ష నిర్వహించారు.



## పత్తి రైతులకు అవగాహన సదస్సు

**న్యాల్ కల్, అక్టోబర్ 17, (జనం సాక్షి) :** న్యాల్ కల్ లోని రైతు వేదికలో ఉదయం పదిన్నర గంటలకు పత్తి సాగు చేసిన రైతులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, స్థానిక వ్యవసాయ విస్తీర్ణాధికారి (ఏఈఓ) హీనా రాథోడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. "కాటన్ కపాస్ యాప్ పైన" నిర్వహించే అవగాహన సదస్సుకు పత్తి సాగు చేసిన రైతులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. తన చరవాణి (మొబైల్ నంబర్) నంబర్ ను నమోదు చేసుకోవాలని,"కాటన్ కపాస్ యాప్" ద్వారా సమీపంలోని పత్తి మిల్లుల్లో స్లాట్ బుక్ చేసుకోకపోతే విక్రయించడం వీలు కాదన్నారు. ఈ మేరకు స్థానిక పత్తి సాగు చేసే రైతులు తప్పనిసరిగా రైతు వేదికలో నిర్వహించే సమావేశానికి హాజరవ్వాలని ఏఓ, ఏఈఓలు సూచించారు.

## డ్రా పద్ధతిలో టపాకాయల దుకాణాలు కేటాయింపు

**జోగిపేట్ అక్టోబర్ 17(జనం సాక్షి)** అందోల్ జోగిపేట పురపాలక సంఘము పరిధిలో దీపావళి పండగని పురస్కరించుకొని పట్టణములో టపాకాయలు విక్రయించు దుకాణములకు కమిష నర్ ఎ. రవీందర్ డ్రా పద్ధతిలో దుకాణము లకు అనుమతులు ఇవ్వడం జరిగింది. షాపు యజమా నులు నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరుపుకో వాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మునిసిపల్, పోలీసు, ఫైర్ వారి ఫోన్ నెంబర్లను కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదము సంబవించి నపుడు తీవ్రతను తగ్గించు టకు అవసరమైన నీరు, ఇతర అగ్నిమాపక సామాగ్రి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఆర్.ఐ. నారాయణ, ప్రతిమ, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## శ్రీ భవిత విద్యాలయం స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- బెడ్ రూమ్,కిచెన్,హాల్ ఉన్న ఇంటికి స్కూల్ పర్మిషన్
- పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 17(జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవిత విద్యాలయం స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న, విద్యార్థులకు మౌలిక కావాల్సిన వసతులు అనగా ఆటస్థలం,ఆట వస్తువులు,లైబ్రరీ, బాత్రూం, ఫైర్ సేఫ్టీ,ఇలా మొదలగు వసతులు ఏమి లేవు అన్నారు. గురుకులం కోచింగ్ పేరిట రెసిడెన్షియల్ పర్మిషన్ లేకుండా హాస్టల్ నిర్వహిస్తూ వేలకు వేల ఫీజులు దండుకుంటూ సీటు వచ్చినక్క అదనంగా మరొక 10 వేల రూపాయలు ఇవ్వాలంటూ తల్లిదండ్రులను నుండి వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యం ఇలాంటి స్కూల్ యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ అమీర్ భాషను కోరడం జరిగిందని దానయ్య అన్నారు.

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ చైర్మన్ అవార్డు




**రాజోలి, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో శుక్రవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా లీడ్ ఇండియా, తెలంగాణ ప్రైవేట్ మేనేజ్మెంట్ స్కూల్ అసోసియేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ చైర్మన్ అవార్డును శాంతినగర్ శ్రీ రాఘవేంద్ర హైస్కూల్ చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి అందుకున్నారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జయంతి రోజు అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

## బెస్ట్ ఎడ్యుకేటర్‌గా శ్యాంసుందర్‌కు అవార్డు




**మానవపాడు, అక్టోబర్ 17 (జనం సాక్షి)** ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్న శాంతినగర్ శివ శివాని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగినటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా లీడ్ ఇండియా, తెలంగాణ ప్రైవేట్ మేనేజ్మెంట్ స్కూల్ అసోసియేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా, ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్న శాంతినగర్ శివ శివాని హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం మేనేజ్మెంట్ శ్యాంసుందర్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి


- ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య

**ఊరుకొండ అక్టోబర్ 17, (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని మండల ఎంపీడీవో కృష్ణయ్య లబ్ధిదారులకు తెలియజేశారు. మండలంలోని ఊర్కొండ, ఊర్కొండపేట గ్రామాలను సందర్శించటం జరిగింది. నిర్మాణ పనులను వేగవంతం చేయు టకు, ఇంకా నిర్మాణం చేపట్టని లబ్ధిదారులు వెంటనే పనులను ప్రారంభించుటకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం ,మోతిలాల్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**రేవల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామానికి చెందిన సంజీవ తండ్రి శేషయ్య, వయసు: 54 సంవత్సరాలు, కులం: బోయ, గురు వారం రాత్రి రేవల్లి నుండి కొంకలపల్లికి అడ్డ దారిలో నడుచుకుంటూ వెళ్ళి, అదే గ్రామా నికి చెందిన పెద్ద ముక్కుల బాష తన వరి పొలానికి విద్యుత్తు షాకు పెట్టడంతో ప్రమా దవశాత్తు సంజీవ విద్యుత్ షాకు తగిలి చని పోయాడు. మృతుని భార్య కొంకల లక్ష్మి ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి ఎస్సై రజిత తెలిపారు.



# పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి

### టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి



**నంగునూరు, అక్టోబర్ 17 ( జనం సాక్షి)** పీఆర్సీ అమలు చేసి పెండింగ్ లో ఉన్న డీఏలు వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వంతో పాటు విద్యారంగ సమస్యల సేకరణలో భాగంగా ముండ్రాయి రాజగోపాల్ పేట. పాలమాకుల, బద్దిపడగ, మగ్దుంపూర్, నంగునూరు, నర్మెట, అంక్షపూర్ తదితర పాఠశాలలను సందర్శిం చారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై నుండి అమలు కావలసిన పీఆర్సీ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేకూరుస్తోందన్నారు. వెంటనే పీఆర్సీ అమలు చేసి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎ.సత్యనారాయణ, జి.శివాజి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొన్నమల్ల హరికృష్ణ, పొట్లపల్లి నాగయ్య, జిల్లా కౌన్సిలర్లు పి.రాజు, నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గిరి తిరుపతి, రాజమౌళి, అంబిక, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి అమానుషం



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 17 :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బీఆర్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ చేర్యాల డివిజన్ ఇన్చార్జి గడిపె బాల నరసయ్య మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ దిలీప్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై జరిగిన దాడిని రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, దళితుల ఆత్మ గౌరాంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, న్యాయవాది కిషోర్ రాకేష్ పై దేశద్రోహం కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయవాది వెనుక ఉన్న దృష్ట శక్తులను గ్రహించి సమగ్ర విచారణ జరిపి ఎంతటి వారినైనా వదిలిపెట్టకూడదన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గడిపె బాల్ నర్సయ్య, చేర్యాల డివిజన్ ఇంచార్జీ సనవాల ప్రసాద్, మాదాసు యాదగిరి, ఎర్రొల్ల శ్రీనివాస్, కొక్కొండ రవీందర్, జంగిటి యాదగిరి, గూడెపు సుదర్శన్, గణేష్, యాదగిరి,రమేష్, సంతోష్ , రాజు, తదితరులు పాల్గొన్నారు.

**రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్టు చేయాలి : ఎమ్మార్పీఎస్**

**వీపనగండ్ల అక్టోబర్ 18 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రలో తహసీల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల శ్రీను,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల సహదేవుడు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండారి విష్ణు,తప్పట స్వామి,దయ్యపు రవివర్మ, గడ్డమీది నాని, టి మహేష్, పామ్ భరత్, ప్రవీణ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి అమానుషం**



**హత్నూర, అక్టోబర్17 (జనం సాక్షి)** న్యాయ దేవత సాక్షిగా అత్యున్నతమైన చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి అమానుషమైన చర్యగా ప్రజా సంఘాల నాయకులు అభివర్ణించారు. గవాయ్ పై దాడిని నిరసిస్తూ శుక్రవారం తహసీల్దార్ ఫర్వీన్ షేక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన స్థానంలో ఉన్నప్పటికీ గవాయ్ దళితుడనే చిన్న చూపుతో అతడిపై దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సాయిలు, పవన్ కుమార్, మల్లేశం రాములు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


# బీసీ రిజర్వేషన్స్‌కు బీజేపీనే అడ్డు

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 17 (జనం సాక్షి)** బీసీ రిజర్వేషన్లపై కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌లో




చట్టం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద బీసీ రిజర్వేషన్ పై బీజేపీ ద్వంద వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై బీజేపీ ద్వంద వైఖరి అవాలంబిస్తున్నాడని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు సిపిఎం నాయకులను అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీసి రిజర్వేషన్ కోసం రేపు జరిగే బంద్ సిపిఎం కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మాణిక్యం, యం నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యం యాదగిరి, నాయకులు అశోక్, శివ, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన మంత్రి వాకిటి

**మాగనూరు అక్టోబర్ 17 (జనం సాక్షి)** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర క్రీడల మత్స్య పాడి పరిశ్రమల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్రనాయక్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నాయకులు నరసింహారెడ్డి, శివరాం రెడ్డి, ముష్టి లక్ష్మన్న, రవీందర్ ,తిప్పయ్య, దండు ఆనంద్ ,నర్సింలు ,శంకర్, పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘనస్వాగతం



**అమీన్ పూర్, అక్టోబర్ 17(జనం సాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావును సుల్తాన్‌పూర్ రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద పార్టీ పటాన్ చెరువు బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకుడు కోలన్ బాల్ రెడ్డి ఆత్మీయంగా స్వాగతించారు. శుక్రవారం కేటీఆర్ ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అతనికి రింగ్ రోడ్డు వద్ద ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమి రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నేతకు మాతృవియోగం

**కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్**

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 17 :** చేర్యాల మండల బిజెపి సీనియర్ నాయకుడు ముచ్చేంతుల సిద్ధారెడ్డి తల్లి సత్తమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ శుక్రవారం బిజెపి నాయకులతో కలిసి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వద్లకొండ సంజీవులు గౌడ్, నాయకులు భాగాల నవీన్ రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి, కాశెట్టి పాండు, కర్క తిరుపతిరెడ్డి, మన్నె సత్య వర్ధన్, మడికొండ శ్రీనివాసరావు, చల్ల బాల్రెడ్డి, యాసరేణి లక్ష్మీపతి, గోనె అమరేందర్ రెడ్డి,శివకృష్ణ, రంజిత్, తదితరులు ఉన్నారు.





## కెసిఆర్ పాలనలో పారిశ్రామిక అభివృద్ధి

**- మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్**

**అమీన్పూర్, అక్టోబర్ 17 (జనం సాక్షి)**

కెసిఆర్ పాలనలో తెలంగాణ పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధిని సాధించిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం అమీన్పూర్ మండలంలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ లో హ్యావెల్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో నూతనంగా నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రపంచ దేశాలకు మందులు సరఫరా చేసిన ఘనత తెలంగాణ దే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక అభివృద్ధి కొంటుపడిందన్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులతో పాటు నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, బాల్రెడ్డి, పృథ్వీరాజ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాఖ సాధించిన సమస్యపై కృతజ్ఞతలు

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలయ్య**



**చిన్నశంకరంపేట అక్టోబర్ 17(జనం సాక్షి)**

రాష్ట్ర శాఖ సాధించిన ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా పిఎస్ హెచ్ఎం లను మోడల్ ఆఫీసర్లుగా ఎస్జిటి ఉపాధ్యాయులను మెంబర్గా నియమించడం పట్ల పిఎస్ హెచ్ఎంల రాష్ట్ర ఉపాధ్యక్షులు వి గాలయ్య సంఘీభావం తెలిపారు. గాలయ్య మాట్లాడుతూ మండలంలోని గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో ఆకుపచ్చ బ్యాడ్జీలను ధరించి ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాక్షి ఎడిటర్‌పై కక్షపూరిత వేధింపులు ఆపాలి

**టేక్మాల్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**

సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిపై సాక్షి విలేకర్లపై కక్షపూరిత వేదింపులను ఆపాలని కోరుతూ శుక్రవారం టేక్మాల్ జర్నలిస్టులు తహశీల్దార్ తులసిరాంకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్‌పై పోలీసులు ముప్పెటదాడి చేయడం సరికాదన్నారు. పత్రిక స్వేచ్ఛను భంగరపచరాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మరమేష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి భాస్కర్,వేర్వేరు ప్రకటనలో ఖండించారు. వినతిపత్రం అందించిన వారిలో జర్నలిస్టులు బాగయ్య, దనంజయ, బీరప్ప, నర్సింలు, రమేష్, రాజేష్, మహేందర్‌రెడ్డి, రాజు, బిక్షపతి, వెంకట్, అశోక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**జనం సాక్షి/కొల్చారం**

భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు. వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా గృహ ప్రవేశం చేసుకోవాలి



**మహబూబ్ నగర్ టౌన్ 17 (జనం సాక్షి):**

ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. శుక్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు .గ్రామం లో 10 ఇండ్లు మంజూరు అయినట్లు, వాటి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు భీమమ్మతో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు.ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు తెలుసుకున్నారు. ఇల్లు కంప్లీట్ అయిన శివరంజని లబ్దిదారు ఇంటిని పరిశీలించారు. ఎక్కువ ఖర్చు చేయకుండా ప్రభుత్వ డిజైన్ ప్రకారం ఇల్లు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులను లబ్ధిదారులకు అందిస్తామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను అవగాహన కల్పించాలని అన్నారు, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయిలకొండ కోటను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కోట ను పరిశీలించి నిర్మాణం గురించి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఎం.పి.డి. ఓ ధనుంజయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఉద్యమకారుడి నామినేషన్

నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జహురుద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుడిగా గత 15 సంవత్సరాలుగా ఉద్యమంలో అనేక ఆటుపోట్లను కేసులను సైతం లెక్కచేయకుండా పోరాడినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా మైనార్టీ సెల్, సోషల్ మీడియా మండల నాయకుడిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని తమకు అవకాశం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

3 గంటలకు జరిగిన బీ- బ్లాక్ సమావేశంలో బాలానగర్, నవాబ్పేట్, రాజాపురం మండలాల నాయకుల, కార్యకర్తలతో అభిప్రాయాలు పంచుకున్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, కర్ణాటక ఎంఎల్సీ ఎం. నారాయణ స్వామి, టీపీసీసీ అబ్జర్వర్ లుగా రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జాకీర్ ఉస్మాన్, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, యువజన,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రోడ్డును మంజూరు చేయండి

**చౌటకూర్, అక్టోబర్ 17 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రం నుండి బొమ్మరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు నరకానికి దారిగా మారింది. చౌటకూర్ నుండి పోసానిపల్లి మీదుగా బొమ్మరెడ్డిగూడెం లక్ష్మీసాగర్, హన్య నాయక్, కొండారెడ్డి పల్లి, పోతి రెడ్డి పల్లి,సంగ్య నాయక్ తండ, విట్టల్ నాయక్ తండా,లాల్సింగ్ నాయక్ తాండ మీదుగా ముది మాణిక్యం పుల్కల్ వెళ్లే బీటీ రోడ్డు రహదారి కొంచెం వర్షం పడితే చాలు అధ్వానంగా తయాఅవు తున్నాయి. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో చాలా రోజుల నుంచి వివిధ గ్రామాలకు చెందిన వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ల మేర రోడ్డు పరిస్థితి అధ్వానంగా మరి గుంతలు పడి పాడైపోయి ఉండటం వల్ల ప్రయాణికులు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. సుమారు ఎనిమిది గ్రామాలు , తండాలకు చెందిన ప్రజలు ప్రతిరోజు ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు కార్లు, ట్రాక్టర్ లు వాహనాలు సైతం ఈ రోడ్డు పైన రాకపోకలు సాగిస్తుంటా యి.



అంతేకాకుండా ప్రైవేటు ఉద్యోగాల రీత్యా చాల మంది వివిధ ప్రాంతాల నుండి జోగిపేట, సంగారెడ్డికి వెళ్లి వస్తుంటారు. రోడ్డు అధ్వాన్నం గా ఉండటంతో రాత్రి పూట ఎక్కువ ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. గతుకుల రోడ్డు కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారు. నరకప్రాయంగా మారిన రోడ్డు గురించి పంచాయతీరాజ్ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు , జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డును మంజూరు చేసేలా కృషి చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, మోహన్, సంగ్య,మొత్య, సంతోష్, సురేష్, శివ,శంకర్, మహాదేవ్, నరేందర్,శివప్ప, నర్సింగ్ రావ్ లు వున్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి



**బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి**
**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్ నగర్ బ్యూరో 17(జనం సాక్షి):**
బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాజ్యాంగ బద్దంగా చట్ట సవరణ చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. జీవో ప్రకారం రెసర్వేషన్ సాధ్యం కాదని పార్టీ తరుపున చెప్పిన ప్రభుత్వం వినలేదు. బీఆర్ఎస్ పార్టీ చెప్పినట్లే జరిగిందని, స్థానిక సంస్థలో అయినా రిజర్వేషన్ ఉంటే రాజకీయం గా సమానత వస్తుంది. రాజ్యాంగ పరంగా.. రాజకీయం గా ఉన్నామనే భావన ప్రజల్లో ఉంటదన్నారు. ఆర్టీసీ బస్సులను అధికారులు బయటికి తీయవద్దు.. విద్య.. వ్యాపర సంస్థలు బంద్ లో పాల్గొన్నాలన్నారు.
సమావేశంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బంద్‌లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి**
**- డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ**



**మహబూబ నగర్ టౌన్ 17(జనం సాక్షి):**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ ను ముందుకు తీసుకెళు తుంటే కొన్ని దుష్టశక్తులు ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కోసం నేడు జరిగే తెలంగాణ బంద్ లో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని కోరారు. ఉదయం నుంచి ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. కాని బీజేపీ ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చడం లేదని ఆరోపించారు. బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని మద్దతు పలకాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే కచ్చితంగా చేసి తీరుతుంద న్నారు. సమావేశంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు సాయిబాబా, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు**
**- ఉమ్మడి మహబూబ్ నగర్ బీసీ జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు డా.కె.శోభనాదేవి**



**మహబూబ్ నగర్ టౌన్ 17 (జనం సాక్షి ) :** బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు డా. కె. శోభనాదేవి ప్రకటించారు. జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా జిల్లా బీసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందును పాటించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

**బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**
**- ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ సరాఫ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(జనం సాక్షి):**
జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించ ాలని నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా నారాయణపేట జిల్లా ముదిరాజ్ సోదరులు తెలంగాణ బంద్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయించాలని కోరారు.

**రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి**
**- బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపు**



**భూత్పూర్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**
స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతూ విడుదలైన జీవోను న్యాయస్థానం నిలిపివేయడం విచారకరమని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. బీసీల రిజర్వేషన్ పెంపునకు సంబంధించి ఎదురవుతున్న స వాళ్లను సంఘటిత పోరాటంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.పట్టణంలోని మునిరంగ స్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల తరబడి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా వ్యవహ రించాలన్నారు.

**బిసి బంద్‌కు ఎమ్మెల్యే మద్దతు**
**మహబూబ్ నగర్ టౌన్ 17 (జనం సాక్షి)**



స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, బిసి బంధువులు రేపు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు నేడు తెలంగాణ బంద్ కు గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**బీసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు**
**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(జనం సాక్షి):**
బీసీల 42 శాతం రిజర్వేషన్ కొరకై బీసీ నాయకుల ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశా ల మేరకు నారాయణపేట మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదాశివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిం చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ బంద్‌కు మద్దతు తెలిపి సంఘీభావం తెలపాలని కోరారు.

**సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టు**
**అమరచింత, అక్టోబర్ 17 (జనం సాక్షి)**
మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజ్ భవన్ ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో ముందస్తుగా అమరచింత సిపిఎం మండల కార్యదర్శి జి.ఎస్. గోపి. బి. వెంకటేష్ ఎస్. అజయ్ ఎస్ ఈ. శ్యామ్ సుందర్ టి. రాఘవేంద్ర లను అరెస్ట్ చేసి సొంత పూచి కత్తుతో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ బి సి. లకు తెలంగాణ లో 42%రిజర్వేషన్ ల బిల్లు ను గవర్నర్ కు పంపగా దాన్ని రాష్ట్రపతి కి పంపి ఆమోదం తెలపకుండా బిల్లు ను 9వ షెడ్యూల్ ల్లో చేర్చి బిసి. రిజర్వేషన్ బిల్లును ఆమెదించా లని డీమాండ్ చేశారు. జెరిగే రాష్ట్ర బందును విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

**బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బంద్ ను విజయవంతం చేయాలి**
**చిన్న శంకరంపేటఅక్టోబర్, 17(జనం సాక్షి)**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చెప్పట్టే బందును విజయవంతం చేయాలని,బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపునిచ్చింది. శనివారం మండల బంద్ కు బీసీ సంఘాలు తో పాటు అన్ని రాజకీయ పార్టీలు ,వాణిజ్య వ్యాపార వర్గాలు వివిధ దుకాణ సముదాయాలు ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని మండల బిసి రిజర్వేషన్ల సాధన సమితి సభ్యులు కోరారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీసీ జేఏసీ బంద్‌ను విజయవంతం చేయాలి**
**- బీజేపీ యువ నాయకులు బోల్లం దివాకర్ గౌడ్**
**ఉర్కొండ అక్టోబర్ 17, (జనం సాక్షి)**



నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బంద్ లో పల్లె నుంచి పట్నం వరకు అన్ని వర్గాల బీసీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని బందులో బొల్లం దివాకర్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లు 42% సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

**నేటి బందుకు ప్రజా సంఘాలు మద్దతు**



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 17 :** నేడు శనివారం రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు సంపూర్ణంగా మద్దతి స్తున్నామని బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు శివగారి అంజయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్య నారాయణ, బీసీ సంక్షే మ సమితి భువనగిరి పార్లమెంట్ నియో జకవర్గ ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్ వేర్వేరుగా ప్రకటనలో తెలిపారు.

**బిసి బందును విజయవంతం చేయాలి**
**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్**
**సంగారెడ్డి, అక్టోబర్ 17( జనం సాక్షి)**



బీసీ వర్గాల హక్కుల సాధన కోసంఈ నెల 18 న చేపట్టనున్న రాష్ట్ర బంద్ కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ తెలిపారు. శుక్రవారం మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో సాయికుమార్ మాట్లాడుతూ...42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం శాంతి యుత నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు**
**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 17 :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు ఇచ్చిన బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ వెల్లడించారు.

**బిసి బందును విజయవంతం చేయండి**
**- మైనార్టీ నాయకులు ఇంతియాజ్**



**సంగారెడ్డి, అక్టోబర్ 17 (జనం సాక్షి)**
రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని మునిపల్లి మండల మైనార్టీ నాయకులు ఇంతియాజ్ అన్నారు. శుక్రవారం మునిపల్లి మండలంలోని కంకోల్ లో ఆయన మాట్లాడుతూ.. నేడు మునిపల్లి మండలంలో నిర్వహించనున్న బీసీ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**నేడు న్యాల్ కల్ లో బీసీ సంఘం ఆధ్వర్యంలో బంద్**
**న్యాల్ కల్, అక్టోబర్ 17, (జనం సాక్షి) :**



రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు.. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు, న్యాల్ కల్ మండల బీఆర్ఎస్ నేత, మల్గి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జగ్గొండ మారుతి ప్రకటించారు. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు, శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

**బీసీల రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు : ప్రజా సంఘాలు**




**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 17 (జనం సాక్షి)**
బీసీల రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు సిఎల్‌సి, ఐఎఫ్‌టియు, పివైఎల్ నాయకులు అన్నారు. నేడు రిజర్వేషన్ పేరుతో మన చేతిలో బందీగా ఉన్న ఈ పార్టీలను అవకాశంగా ఉపయోగించుకొని బందును విజయవంతం చేసి రిజర్వేషన్ల అమలుకైబాట వేయాలని విజ్ఞప్తి చేస్తుందనీ, అలాగే బిజెపి పార్టీకి చెందిన బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పార్లమెంటులో బీసీ బిల్లును అమలు చేయడానికి కృషి చేయాలని కృష్ణయ్య పై ఒత్తిడి తేవాలని కోరుచున్నాము అన్నారు.
ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. ఎండి. సుభాన్, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్, పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గంజిపేట కోళ్ల అంజి, బీరెల్లి నాగరాజ్, లక్ష్మన్న, పెద్ద తిమోతి తదితరులు పాల్గొన్నారు.

**బిసి బందును విజయవంతం చేద్దాం**
**- ముంత మల్లయ్య యాదవ్**
**వీపనగండ్ల అక్టోబర్ 18 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టబోయే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ముంత మల్లయ్య యాదవ్ వీపనగండ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ 42% కోసం ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**రేవల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి)**



ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏదుల మండలంలో చోటుచేసుకుంది. చెన్నారం గ్రామానికి చెందిన గంగనమోని రాములు ప్రతిరోజూ మద్యం సేవించి అప్పులు చేస్తూ ఉండేవాడు. గురువారం ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో కుటుంబ విషయమై తల్లితో కొట్లాడి అలిగి, తన ఇంటి నుండి బైక్‌పై ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. సాయంత్రం అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. శుక్రవారం మధ్యాహ్నం రాములు తల్పునూర్ గ్రామ శివారులో కానుగ చెట్టుకి ఉరి వేసుకొని చనిపోయి కనిపించాడు. సమాచారం అందుకున్న ఎస్సై రజిత సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుని అన్న పర్వతాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

## సొంత ఖర్చుతో బోర్ రిపేర్

**చారకొండ, అక్టోబర్ 17 (జనంసాక్షి)**



చారకొండ మండల కేంద్రంలో ఐదవ వార్డులో కమ్మరి కొండయ్య ఇంటి వద్ద ఉన్న 7 హెచ్ పి బోరు మోటర్ రిపేర్ చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేశమోని శంకరయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెవెన్ హెచ్ పి బోర్ మండలంలోని చాలా చోట్లకు నీటి సరఫరా అవుతుందని తెలిపారు. పైప్ లైన్ డామేజ్ సరిచేసి రేపటి వరకు బోరు రిపేర్ అవుతుందని తెలిపారు. సొంత ఖర్చుతో 12,000 తో ప్రజలు నీటికి ఇబ్బంది పడకూడదని సమస్యను పరిష్కరించానన్నారు.

## ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేసినందుకు ధన్యవాదాలు

**- కాంగ్రెస్ యువ నాయకులు పోలే రాజు**

**వెల్దండ అక్టోబర్ 17 (జనంసాక్షి) :**



రాష్ట్రంలో ఎంతోమంది రాజకీయంగా ముందుకు వెళ్లాలన్నా ఈ నిబంధనతో ఓటు వేయడానికి మాత్రమే అర్హు లు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు పోటీ చేయడానికి అర్హులేనని క్యాబినెట్లో నిర్ణయం తీసుకో వడం శు భసూచకంగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీలో ఏదైనా సాధ్యమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారు. తెలంగాణ ప్రభుత్వానికి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోలే రాజు అన్నారు.

## పొలంలో కుళ్లిపోయిన మృతదేహం లభ్యం

**రేవల్లి, అక్టోబర్ 17 (జనంసాక్షి)**

రేవల్లి గ్రామానికి చెందిన దాసరి శేఖర్ తండ్రి నర్సింహా, వయసు 33 సంవత్సరాలు, కులం: గొల్ల, ఇతనికి ఒక కుమారుడు, ఒక కూతురు కలరు. పది రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయాడు, ఇంతకు ముందు కూడా ఒకసారి ఇలాగే వెళ్లడంతో కుటుంబ సబ్యులు వస్తాడులే అనుకున్నారు. శు క్రవారం రేవల్లి శివారులో మదరమోని పుల్లయ్య మొక్కజొన్న చేనులో శేఖర్ కుళ్ళిపోయిన స్థితిలో కనిపించాడు. మృతుని బార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

# చిల్డ్రన్స్ హొమ్ సందర్శించినా జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**మహబూబ్నగర్ బ్యూరో17 (జనం సాక్షి)**



రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి డి. ఇందిరా శుక్రవారం శిశు గృహ, చిల్డ్రన్ హొమ్, స్టేట్ హొం, శిశు గృహ, షెల్టర్ హొం, మహబూబ్ నగర్ లను సందర్శించినారు. వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో పరిశీలించి నారు. అన్నీ సదుపాయాలు అన్నీ అందుతున్నాయా లేవా అక్కడి అధికారులు అడిగి తెలుసుకున్నారు. అలాగే సమస్యలు ఏమైనా వుంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ దృష్టికి తీసుకొని రాగలరని తెలిపారు. అలాగే స్టేట్ హొం మహబూబ్నగర్ నందు న్యాయ అవగాహనా సదస్సు ను నిర్వహించడం జరిగింది. చట్టపరమైన హక్కులు, విధులు, బాలల హక్కులు చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, విద్యా హక్కు చట్టం,పిఓసిస్ఓ చట్టం, బాలల సంరక్షణ, అక్రమ రవాణా లాంటి వివిధ రకాలైన చట్టాల గురించి వివరించారు.

## బీసీ రిజర్వేషన్ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**చారకొండ, అక్టోబర్ 17 (జనంసాక్షి)**



బీసీ రిజర్వేషన్ల సాధనకై శనివారం నాడు బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ బంద్కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు చారకొండ మండల అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్ తెలిపారు.

## రాజ్యాంగ బద్దంగా బీసీల వాటా సాధిద్దాం

**- పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్**

**చారకొండ,అక్టోబర్17 (జనంసాక్షి)**



తెలంగాణలో సామాజిక న్యాయం,రాజ్యాంగ ధర్మంలో భాగంగా రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ వాటాకొరకు,బీసీసమాజికసంస్థల(జేఏసీ) భావసారూప్య ప్రజాసంఘాలు, పార్టీలతో కలిసి రాజ్యాంగ బద్దంగా రిజర్వేషన్లను సాదిస్తామని చారకొండ పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

## సకాలంలో కరెంట్ బిల్లు చెల్లించాలి : ఏఈ

**నారాయణపేట అక్టోబర్ 17 (జనం సాక్షి) :** నారాయణపేట పట్టణ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా మీయొక్క కరెంటు బిల్లు ఇచ్చిన నిర్ణీత గడువులో బిల్లును చెల్లించినట్లయితే అపరాధ రుసుము కట్టనవసరం లేదు నిర్ణయిత గడువు 14 రోజులు అయిన తర్వాత ఎవరైతే బిల్లులు చెల్లిస్తారో వారు గృహవినియోదారులు 75 రూపాయల అదనపు చార్జీలు చెల్లించాల్సి,కమర్షియల్ వినియోగదారులకు 150 రూపాయలు మదనపు చర్యలు చెల్లించాల్సి ఉంటుంది కావున విద్యుత్ వినియోగదారులు, అద్దెకు ఉన్న వినియోగదారులు తమ కరెంటు బిల్లును సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించగలరని నారాయణపేట పట్టణ ఏఈ మహేష్ గౌడ్ ప్రకటనలో కోరారు. వినియోగదారులు సహకరించాలని ఆయన తెలిపారు.



# సాక్షి ఎడిటర్‌పై దాడి హేయమైన చర్య

**- మహబూబ్నగర్లో క్యాండిల్ ర్యాలీ**

**మహబూబ్నగర్ బ్యూరో17 (జనం సాక్షి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి దినపత్రిక ఎడిటర్‌పై కొంతమంది రాజకీయ గుండాలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు. ఎడిటర్‌పై దాడి చేయడాన్ని హేయ చర్యగా పేర్కొన్నారు. రాజకీయ క కక్షలను దృష్టిలో ఉంచుకొని ఏపీలోని కూటమి ప్రభుత్వం ఈ విధంగా దాడులకు పాల్పడడం శోచనీయమన్నారు. ఈ దాడిని నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం తెలంగాణ చౌరస్తా వద్ద సాక్షి దినపత్రిక విలేకరులతో పాటు మిగతా పత్రిక సోదరులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దాడిని నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

**మల్దకల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం శుక్రవారం ప్రారంభమైంది.గత నెలరోజుల నుంచి మధ్యాహ్నం భోజనంపథకం ఆగిపోయి విద్యార్థులు ఇంటి దగ్గరే భోజనం చేసి పాఠశాలకు వచ్చేవారు.గత రెండు రోజుల క్రితం పత్రికలో సోషల్ మీడియాలో వార్తలు రావడంతో అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు.శుక్రవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభమై విద్యార్థులకు భోజనాన్ని అందించారు.వంటఏజెన్సీ లేకపోవడం వల్ల మధ్యాహ్నం భోజనం పథకం నిలిచిపోయింది.






# బిజెపి వైఖరిని ఖండిస్తున్నాం : సిపిఎం

**వీపనగండ్ల అక్టోబర్ 18 జనం సాక్షి)**

సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా అడ్డుకుంటున్న బీజేపీ వైఖరికి నిరసనగా మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నా బిజెపి మొండి వైఖరిని ఖండించాలన్నారు, ఒకవైపు రిజర్వేషన్లకు అడ్డుపడుతూ మరోవైపు బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు మద్దతు ప్రకటించడం ద్వంద వైఖరిని ఖండించాలన్నారు. బిజెపికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే లోకసభలో బీసీలకు 42% చట్టం తీసుకొచ్చి 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బాలస్వామి, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న,ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్,రామకృష్ణ, నక్క ఆంజనేయులు, మిద్దె శ్రీను,నవీన్,రాముడు, తదితరులు పాల్గొన్నారు.